# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను


పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 07 | 09.09.2025 | మంగళవారం | పేజీలు : 02

## ఉద్యమ ధ్వజం.. కాళోజీ

- నేడు కాళోజీ నారాయణరావు జయంతి


2 లో




## సోమన్న ఆలయంలో సంప్రోక్షణం

పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో సంపూర్ణ చంద్ర గ్రహణం అనంతరం సోమవారం అర్చకులు గణపతిపూజ, పుణ్యాహవాచనం నిర్వహించి ప్రధాన ఆలయం ఉప ఆలయాలను సంప్రోక్షణ చేసిన తరువాత దర్శనాలు , ఆర్జిత సేవలు నిర్వహించారు.

## పాలకుర్తి రహదారులకు
# ఇక మోక్షం

- నియోజకవర్గానికి 21 కోట్ల నిధులు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఆప్యాయతతో ఎమ్మెల్యేని "చెల్లి బాగున్నావా?" అంటూ పలకరించగా, వారు కూడా "అన్నా నేను బాగున్నాను, మీరు బాగున్నారా..?" అని చిరునవ్వుతో సమాధానమిచ్చారు. ఇరువురి మధ్య సోదరభావపూర్వక సంభాషణ నెలకొంది. నియోజకవర్గంలోని తండాలు, గూడెంలో రహదారుల దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే వివరించారు. గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రహదారుల మరమ్మతులకు తక్షణమే నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థనను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెంటనే స్పందించి రూ.21 కోట్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నిధుల మంజూరుతో సౌకర్యవంతమైన రోడ్లు ఏర్పడి, ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.



## కెనడాలో ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో
# మహిళలకు తొలి స్వర్ణం

- ప్రత్యేకంగా అభినందించి సీఎం రేవంత్ రెడ్డి సత్కారం


**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఒలింపిక్స్‌లో పోటీ పడే క్రీడాకారులకు అన్ని విధాలా చేయూత అందిస్తామని, పథకం సాధిస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. కెనడాలో ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. జూబ్లీహిల్స్ నివాసంలో చికిత మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌తో పాటు చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ముఖ్యమంత్రి అభినందించారు. ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన చేయాలని, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్, ఎమ్మెల్యే విజయ రమణా రావు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డి ఇతర ప్రతినిధులు ఉన్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కోరారు. సీపీ మాట్లాడుతూ.. ఈ జాతీయ మెగా లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీసీ కోరారు.





**ఉద్యమ ధ్వజం..!**

అక్షరాలను అగ్ని కణాలుగా
విరజిమ్మావు
అఖిలాండంలోని అనాథలగాథలను
వినిపించావు
అహంకారం గద్దెక్కితే
అణగదొక్క గర్జించావు
అధికారం ముసుగులో
హక్కులు నలిపేస్తుంటే
కాళిక వై కదిలావు
ప్రశ్నించే తత్వానికి ప్రహ్లాదుడే
గురువని ప్రవచించావు
ఉప్పెనలా ఎగిసిపడే ఉద్యమాలకెన్నిటికో
ఊపిరిగా నిలిచావు
ప్రజల భాషలో ప్రజల గొడవకు
పట్టం కట్టావు
నిర్భీతి నిర్మోహం నిజాయితీలనే
త్రికరణశుద్ధిగా పాటించావు
సామాన్యుడిగా ఉంటూనే సాహసంతో
సత్యాగ్రాహిగా బతికావు
తెలంగాణ పోరు తేరుపై
'ఉద్యమధ్వజంగా'మిగిలావు



*- డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్,*
***9989148305***



## గాంధీభవన్‌లో టీపీసీసీ
# విస్తృత స్థాయి సమావేశం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో :**
గాంధీ భవనంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘాలు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బాపు జై భీమ్ జై సంవిధన్ కోఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయములో సంపూర్ణ చంద్ర గ్రహణం అనంతరం సోమవారం అర్చకులు గణపతిపూజ, పుణ్యాహవాచనం నిర్వహించి ప్రధాన ఆలయము ఉప ఆలయాలను సంప్రోక్షణ చేసిన తరువాత భక్తులకు యధావిధిగా దర్శనాలు ఆర్జిత సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## బడికి పూర్వ విద్యార్థుల చేయూత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థులు బడికి చేయూతనందించారు. 20042005 పూర్వ విద్యార్థుల ఆఫీస్ కి బీరువాను బహుకరించారు. ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకొని, ఉన్న ఊరును, కన్నాతల్లిని, చదువుకున్న బడిని మరిచిపోకుండా సాయం చేయడం గొప్ప విషయమన్నారు.. అలాగే ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని, స్థిరపడ్డాక సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్నేహితులు ముస్కు నిశాంత్, సముద్రాల ఆంజనేయులు, జీడి నరేందర్, రాపాక అనిల్, గాదేపాక కిరణ్, ఎండి నసీరుద్దీన్ , నరేష్, నాగేందర్, చారగొండ్ల రవి , స్వప్న, సరిత తదితరులు పాల్గొన్నారు.





## వస్త్ర వ్యాపారుల సంఘం
## నూతన కమిటీ ఎన్నిక



**పాలకుర్తివాణి, పాలకుర్తి టౌన్ :** వస్త్ర వ్యాపారుల సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పాలకుర్తి వస్త్ర వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు గా అల్లాడి వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా కనుకుంట్ల కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి సుదర్శన్, కోశాధికారిగా రాపాక సోమన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు మాట్లాడారు. ఈ సమావేశంలో వస్త్ర వ్యాపారుల సంఘం సభ్యులు రాపాక ఉపేందర్ ,శీల చంద్రశేఖర్ దేవసాని కృపాకర్, అల్లాడి మహేష్ ,ఈగ శ్రీనివాస్, తమ్మి రమేష్, రాపాక వినయ్, రాపాక ఉదయ్, రాపాక రాజేష్, దేవసాని సత్యనారాయణ, చిలుకమారీ రమేష్, సంతోష్ కుమార్, అమరావతి సందీప్, దేవాసి చేతన్, రాపాక వెంకీ పాల్గొన్నారు.



## పాలకుర్తిలో గురుపూజోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం జరుపుకున్నారు. పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య అధ్యక్షతన ఉపాధ్యాయలకు సన్మానం చేశారు. తహసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రవీందర్ హాజరై 23 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఇద్దరు ప్రధానోపాధ్యాయులు, 8 మంది స్కూల్ అసిస్టెంట్లు, 8 ఎస్ జి టి ఉపాధ్యాయులు, ఒక వ్యాయామ ఉపాధ్యాయులు, 2 రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల నుండి ఒక్కరు పాల్గొని సన్మానం పొందారు. సిబ్బంది రమేష్ ,కిషన్ ,సురేష్, సాంబయ్య, అరుణ, సునీత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు సన్మానం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలో గాయత్రి ఫంక్షన్ హాల్ లో 60 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన వహించారు. పాలకుర్తి మండలం నుంచి ఇమ్మడి అశోక్, తమ్మి దిలీప్, బొగ్గారపు శ్రీనివాస్, తమ్మి మధులను సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ.. గురువు అనేది కేవలం బోధించే వ్యక్తి కాదు, జ్ఞానదీపం వెలిగించి, సమాజ భవిష్యత్తుకు దారి చూపే మహనీయుడన్నారు. జనగామ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమళ్ల సోమేశ్వర్, జిల్లా మహిళా విభాగం కోశాధికారి తమ్మి స్రవంతి, మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు ఇమ్మడి వీరమణి, మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్, అదనపు కార్యదర్శి పబ్బా సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం సలహాదారుడు తమ్మి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో
# పలువురికి జైలు

**పాలకుర్తి వాణి, కాజీపేట :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష పడింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. కేసు విచారణలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప నిందితులకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు కాజీపేట ట్రాఫిక్ సీఐ వెంకన్నతెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341